# ప్రజాపాలన

నవంబర్ 09- 2018
శుక్రవారం
పేజీలు:8

## హైదరాబాద్ ప్లస్

హైదరాబాద్,రంగారెడ్డి,నల్లగొండ,మహబూబ్‌నగర్,ఖమ్మం,ఆదిలాబాద్,నిజామాబాద్,కరీంనగర్,మెదక్,వరంగల్, పెద్దపల్లి


# ఐటి పరిజ్ఞానంతో పారదర్శక ఎన్నికల నిర్వహణ



**హైదరాబాద్ (ప్రజాపాలన):** శాసన సభకు జరిగే ఎన్నికలకుగాను ఓటింగ్ శాతం పెంపు, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఎన్నికల అక్రమాలను అరికట్టేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలో ఉపయోగించుకోనున్నట్టు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఎం.దానకిషోర్ ప్రకటించారు. తెలంగాణ ఎన్నికల నిఘా వేదిక ఆధ్వర్యంలో నేడు ఓటరు చైతన్య కార్యక్రమం నిర్వహించారు. దాదాపు 30 స్వచ్చంద సంస్థలు హాజరైన ఈ కార్యక్రమానికి దానకిషోర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ కమిషనర్ దానకిషోర్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో హైదరాబాద్‌లో 53శాతంలోపే పోలింగ్ నమోదు అయ్యిందని, ఈ సారి ఈ ఓటింగ్ శాతాన్ని గణనీయంగా పెంచేందుకు పెద్ద ఎత్తున చైతన్య, ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఓటింగ్‌ను పెంచడం, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, దివ్యాంగుల ఓటర్లందరినీ ఓటింగ్‌లో పాల్గొనేలా చూడడం, పోలింగ్ కేంద్రాలను గుర్తించడం తదితర అంశాలలో సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలో ఉపయోగిస్తున్నట్టు తెలిపారు. ముఖ్యంగా దివ్యాంగులందరూ ఓటింగ్‌లో పాల్గొనేలా చూడడానికి దేశంలోనే మొట్టమొదటి సారిగా వాదా యాప్‌ను హైదరాబాద్‌లో ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. హైదరాబాద్‌లో 20వేల మంది ఓటరు నమోదుకు అర్హులైన దివ్యాంగులు ఉండగా వీరిలో ఇప్పటికే 16,000 మందికి ఓటు హక్కు కల్పించామని, మిగిలినవారిని కూడా ఓరుగా నమోదు చేయించడానికి చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. హైదరాబాద్ జిల్లాలో దాదాపు 40లక్షల మంది ఓటర్లు ఉన్నారని, ప్రతి వెయ్యి మందిలో 930 మంది ఓటర్లు నమోదై ఉన్నారని తెలియజేశారు. 80శాతానికిపైగా అక్షరాస్యత కలిగిన హైదరాబాద్ జిల్లాలో కేవలం 53శాతంలోపే ఓటింగ్ నమోదు అయ్యిందని, ముఖ్యంగా కొన్ని పోలింగ్ కేంద్రాల్లో 20శాతానికి తక్కువగా ఓటింగ్ నమోదు కావడం విచారకరమని అన్నారు.

లిఓటరు స్లిప్‌లతో పాటు పోలింగ్ కేంద్రాల మ్యాప్‌ను అందిస్తాంలి

డిసెంబర్ 7వ తేదీన జరిగే పోలింగ్‌కు రెండు మూడు రోజుల ముందుగానే ఓటరు స్లిప్‌లను అందజేస్తామని, ఓటరు స్లిప్‌లతో పాటు సంబంధిత పోలింగ్ కేంద్రాల మ్యాప్‌లను కూడా అందించేందుకు చర్యలు చేపట్టామని దానకిషోర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల మ్యాప్‌ను అందజేయడం ద్వారా ఓటర్లకు మరింత సులభంగా ఉంటుందని అన్నారు.

# మైండ్‌స్పేస్ జంక్షన్ ఫ్లైఓవర్



స్ట్రాటజిక్ రోడ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌లో భాగంగా రూ. 108.59కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన మైండ్‌స్పేస్ జంక్షన్ ఫ్లైఓవర్ శుక్రవారం నాడు నగరవాసులకు అందుబాటులోకి రానుంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్.కె.జోషి, మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి అర్వింద్‌కుమార్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఎం.దానకిషోర్‌లు ఫ్లైఓవర్‌ను శుక్రవారం ఉదయం 10:30గంటలకు ప్రారంభించనున్నారు.

# పేద బ్రాహ్మణులందరికి అండగా ఉంటాం: కేటీఆర్



**హైదరాబాద్ (ప్రజా పాలన):** రాష్ట్రంలోని పేద బ్రాహ్మణులందరికి అండగా ఉంటామని మంత్రి కేటీఆర్ భరోసా ఇచ్చారు. దేశం మొత్తంలో ట్రెజరీ నుంచి పురోహి తులకు జీతాలు ఇస్తున్నది ఒక్క తెలం గాణ ప్రభుత్వం మాత్ర మేనని కేటీఆర్ స్పష్టం చేశారు. హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులోని వండర్ పార్కులో బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేదపండితులు మంత్రి కేటీఆర్ ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ..బ్రాహ్మణుల స్థితిగతులు సీఎం కేసీఆర్ కు తెలిసినంతగా ఏ ముఖ్యమంత్రికి తెలియవన్నారు. విశ్వకల్యాణం కోసం కేసీఆర్ ఆయుత చండీయాగం చేశారని కేటీఆర్ గుర్తుచేశారు. సీఎం కేసీఆర్ నమ్మిన సిద్ధాంతం ప్రకారం నడుస్తారని..దేవాలయాల అభివృద్ధికి వందల కోట్లు ఖర్చు చేస్తున్నారని, కేసీఆర్ మాదిరిగా దేశంలోనే ఏ ముఖ్యమంత్రి దేవాలయాలను అభివృద్ధి చేయలేదని కేటీఆర్ తెలిపారు. గోదావరి పుష్కరాలు తెలంగాణలో జరపాలని కేసీఆర్ అప్పట్లోనే డిమాండ్ చేసినట్లు చెప్పారు. మీ ఆశీర్వాదం, ఎన్నికల్లో మద్దతు కోసం వచ్చానని బ్రాహ్మణులను ఉద్దేశించి మంత్రి కేటీఆర్ అన్నారు. చంద్రబాబు తెలంగాణను ముంచే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి కేటీఆర్ విమర్శించారు. చంద్రబాబు ఏపీని, అక్కడి సమస్యలను వదిలి తెలంగాణ మీద పడ్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. పేదరికానికి కులంతో సంబంధం లేదని మంత్రి కేటీఆర్ అభిప్రాయపడ్డారు. తెలంగాణ వచ్చినంక సంక్షేమానికి పెద్ద పీట వేశామని, 450పైగా పథకాలను అమలు చేస్తున్నామని వివరించారు. మరో 1200 ఆలయాలకు ధూప దీప నైవేద్యం కోసం ప్రయత్నం చేస్తుంటే.. ఎన్నికల కోడ్ వచ్చిందన్నారు. బ్రాహ్మణుల కోసం 17 పథకాలు ప్లాన్ చేశామని, ప్రస్తుతం 5 పథకాలు మాత్రమే అమలు అవుతున్నాయని కేటీఆర్ వెల్లడించారు. ఎన్నికల తర్వాత మిగిలిన పథకాల అమలుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతారావు, ప్రభుత్వ సలహాదారు రమణాచారి, ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి వేణుగోపాలచారి, బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ దేవీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నిప్పుల్లో నడిచినా హరీశ్ తన శీలాన్ని నిరూపించుకోలేరు: రేవంత్

- హరీశ్ జాతకమంతా కేసీఆర్‌కు తెలుసు
- నర్సారెడ్డితో హరీశ్ చర్చలు జరిపారు
- 25న ఏం జరిగిందో హరీశ్ వెల్లడించాలి



**హైదరాబాద్ (ప్రజాపాలన):** మంత్రి హరీశ్ రావు జాతకమంతా ఆయన మామ కేసీఆర్ వద్ద ఉందని, హరీశ్ ఎలాంటి వ్యక్తో.. నమ్మినవాళ్లను ఎలా మోసం చేశారో అంతా కేసీఆర్‌కు తెలుసని కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ సీట్ల కేటాయింపుపై కసరత్తు జరుగుతున్న సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ హరీశ్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. హరీశ్ నిప్పుల్లో నడిచినా తన శీలాన్ని నిరూపించుకోలేరన్నారు. మంత్రుల క్వార్టర్స్ వద్ద ఉన్న సీసీ టీవీ ఫుటేజీలన్నీ బయట పెట్టాలని డిమాండ్ చేశారు. గత నెల 25 సాయంత్రం మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి గజ్వేల్‌లో నర్సారెడ్డిని కారులో ఎక్కించుకొని రాత్రి 9.30గంటలకు హరీశ్ క్వార్టర్స్‌కు తీసుకెళ్లారు. ఆ రోజు రాత్రి హరీశ్‌తో మూడు గంటల పాటు చర్చలు జరిగాయని.. తెల్లవారే వెళ్లి నర్సారెడ్డి ఢిల్లీలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారని.. దీని వెనుక కారణమేంటే వారికే తెలియాలన్నారు. 25న సాయంత్రం 7గంటల నుంచి 9 గంటల వరకు హరీశ్‌రావు నివాసంలోకి వచ్చి, వెళ్లిన కార్లు.. వాటిలో ఎవరెవరు ఉన్నారో వెల్లడిస్తే కేసీఆర్, కేటీఆర్‌తో పాటు ప్రతి ఒక్కరికీ స్పష్టత వస్తుందన్నారు. హరీశ్, కేసీఆర్‌ల మధ్య సంబంధాలు తుపాను ముందు ప్రశాంతతా? లేదంటే ఉప్పు, నిప్పులా ఉన్నాయా? అదీకాదంటే విచ్ఛిన్నమయ్యే ముందు నిశ్శబ్దమో ప్రజలకు తెలియాలని రేవంత్ అన్నారు.

# యంగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో నరకాసుర వధ





గూడూరు /(ప్రజా పాలన): దీపావళి పండుగ వేడుకలు గూడూరు మండలం చంద్రుగూడెం గ్రామంలో గురువారం ఘనంగా నిర్వహించారు లోక కంతకుడిగా మారిన నరకాసురుడిని శ్రీకృష్ణుడు సంహరించిన సందర్భంగా దీపావళి వేడుకలు జరుపుకుంటారు ఇందులో భాగంగా చంద్రుగూడెం లోని యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంస్కృతిక కార్యక్రమాలు నిర్వర్తించి తదనంతరం 36 అడుగుల నరకాసుర బొమ్మను కాల్చి వేయడం జరిగింది ముఖ్య అతిధులుగా హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షులు పింగిలి శ్రీనివాస్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి స్వామి గారు విచ్చేసి వారు మాట్లాడుతూ హిందూ సాంప్రదాయంలో దీపావళి పండుగ ఒక భాగమని మన హిందూ సంప్రదాయాలను ఆచారవ్యవహారాలను అందరూ పాటించాలని మన పండుగలను ప్రతి ఒక్కటి ఘనంగా నిర్వహించాలని తెలుపుతూ ఈ కార్యక్రమాన్ని ఇంతపెద్ద ఎత్తు నిర్వహించిన యూత్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమాన్ని ఐదు సంవత్సరాలుగా నిర్వహిస్తున్నట్లుగా యూత్ అధ్యక్షులు గోనె శోభన్ బాబు తెలిపారు ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు జోగునూరి రాంబాబు ,ఆగాల రాకేష్ ,గడ్డం చంద్రశేఖర్ ,బెజ్జం మధు, నూనె అఖిల్, సదువాల భాను ,దోమ శీను ,దోమ సాయి కుమార్ మరియు గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## ఘనంగా దీపావళి భక్తిశ్రద్ధలతో లక్ష్మీ పూజలు



అంబరపేట, నవంబరు8,ప్రజాపాలన:అంబరపేట నియోజకవర్గంలోని న్యూ నల్లకుంట,నర్సింహాబస్తీ, విద్యానగర్, బాగ్ అంబరపేట,కాచిగూడ, గోల్నాక తదితర ప్రాంతాల్లో దీపావళి పర్వదినాన్ని బుధవారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నల్లకుంటలోని శంకరమఠంలో కొలువుతీరిన శారదాంబ భక్తులకు సిరులొలికె శ్రీ ధనలక్ష్మి రూపంలో దర్శనమిచ్చింది .సాయంత్రం పలు ప్రాంతాల్లో సంప్రదాయబద్దంగా లక్ష్మీ పూజలు నిర్వహించారు. అనంతరం ఆనందోత్సాహాలతో పటకాయలు కాల్చరు.

## ఇన్నేళ్ల పాలనలో కాంగ్రెస్ చేసిందేమీ లేదు

### కెసిఆర్ తోనే సంక్షేమం సాధ్యం చింతా ప్రభాకర్



ప్రజాపాలన (సదాశివపేట ) :నలభై సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రానికి దేశానికి చేసిందేమీ లేదని సంగారెడ్డి అభివృద్ధి జరిగిందంటే టీఆర్ఎస్ పాలనలోనే ప్రభుత్వ హయాంలోనేనని సంగారెడ్డి తాజా మాజీ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. గురువారం సదాశివపేట పట్టణంలోని పది ,పదకొండు ,పదిహేను ,పదహారు, పదిహేడు వార్డుల్లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ టీఆర్ఎస్ పాలనను ప్రజలు కోరుకుంటున్నారని త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎసుకు ప్రజలు ఓట్లు వేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. .కాంగ్రెస్ పాలనపై ప్రజలు విసుగు చెంది పోయాలని కెసిఆర్ తోనే పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు లబ్ధి చేకూర్చాయన్నారు .తనకు ఎన్నికల్లో గెలిపించి మరో అవకాశాన్ని ఇవ్వాలని గెలిస్తే సంగారెడ్డి నియోజకవర్గాన్న అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఆయన ఓటర్లను అభ్యర్థించారు .ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం సదాశివ పట్టణ పార్టీ అధ్యక్షుడు కొత్తగొల్ల కృష్ణ కౌన్సిలర్లు చింతా గోపాల్ ,కో ఆప్షన్ సభ్యుడు కోడు అంజయ్య, టీఆర్ఎస్ నాయకుల చీల మల్లన్న , ఎర్రోల్ల చిన్న , కాసాల బుచ్చిరెడ్డి, ఫసల్వాది మాణిక్యం, పట్నం సుభాష్ , లతీఫ్,బరాడి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మరు :మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి



ప్రజాపాలన ( సదాశివపేట): టిఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, కాంగ్రెస్ పాలన కోసం రాష్ట్ర ప్రజలంతా ఎదురుచూస్తున్నారని సంగారెడ్డి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ గెలుపు అవసరమని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. గురువారం సదాశివపేటలో పలువురు టిఆర్ఎస్ బిజెపిలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో జజగ్గారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు . అదే విధంగా కాంగ్రెస్ నేత శివరాజ్ పాటిల్ ఏర్పాటు చెసిన జగ్గారెడ్డి గెలుపు కోసం సదాశివపేటలోని అయ్యప్పస్వామి దేవాలయము నుండి సంగారెడ్డిలోని గణేష్ గడ్డ వరకు పాదయాత్రను చేపట్టగా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు .ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ గెలుపు ఖాయమని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుడిలా పనిచేసి రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలన్నారు .కాంగ్రెస్ శ్రేణులంతా ఐక్యమత్యంతో సంగారెడ్డి నియోజకం లో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు .టీఆర్ఎస్ నాలుగేళ్ల పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదని వైఫల్యాలను ప్రజలలో కి తీసుకెళ్లాలని కాంగ్రెస్ శ్రేణులకు హితవు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సత్యనారాయణ, పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు రాంరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్, ఆత్మకూర్ రామాగౌడ్ ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముగ్దము పటేల్ ,కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అరుణ్ కుమార్. కౌన్సిలర్లు సతాని శ్రీశైలం, వాజిద్, టిజెఆర్ నియోజకవర్గ అధ్యక్షుడు అవినాష్, కాంగ్రెస్ నాయకులు లక్ష్మారెడ్డి ,సొసైటీ చైర్మన్ ఆశిరెడ్డి, మదు ,వైద్యం పవన్ తదితరులు పాల్గొన్నారు .

## మెచరాజు పల్లిలో శంకర్ నాయక్‌కు చేదు అనుభవ.. నిరసన సెగ



నెల్లికుదురు మహబూబాబాద్/ (ప్రజాపాలన): నెల్లికుదురు మండలం మిరాసిపల్లి గ్రామంలో మహబూబాబాద్ నియోజకవర్గ టీఆర్ఎస్ తాజా మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్కు చేదు అనుభవం నిరసన సెగ నరసరాజు పల్లిలోని యువకులు అందరూ నువ్వు ఏమి చేశావని మళ్లీ ఓట్లడగడానికి వచ్చావు అని ప్రశ్నించగా యువకులకు గ్రామ ప్రజలకు ఏమి సమాధానం చెప్పకుండా సైలెంట్ గా వెళ్లిపోయిన శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

## పిఏసిఎస్ అధ్యక్షులు - ఎలేటి రాం రెడ్డి



మల్లాపూర్: నవంబర్ 08 (ప్రజాపాలన) మల్లాపూర్ మండల కేంద్రం మరియు పాత దాంరాజపల్లిలో వడ్ల కొనుగోలు కేంద్రాలను పి.ఎ.సి.ఎస్ మల్లాపూర్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కే.డీ.సీ.సీ బ్యాంక్ మల్లాపూర్ బ్రాంచ్ మేనేజర్ శ్రీ దేవరాజన్, పి.ఎ.సి.ఎస్ మల్లాపూర్ చైర్మన్ ఎలేటి రామ్ రెడ్డి, వైస్ చైర్మన్ గంగా రెడ్డి, మాజీ చైర్మన్ మల్లారెడ్డి, మల్లాపూర్ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సందె రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చిట్ రెడ్డి రమేష్, పాత రామరాజు పల్లిలో డైరెక్టర్ కొమ్ముల గంగారెడ్డి రైతులురాజా రెడ్డి, సామ నారాయణ రెడ్డి, మైదం శ్రీనివాస్ కే.డీ.సీ.సీ బ్యాంకు సూపర్వైజర్ అంజయ్య, మరియు సిబ్బంది పాల్గొని ప్రారంభించటం జరిగింది. ప్రభుత్వం నిర్ణయం ప్రకారం రూ. 1770 , బి గ్రేడ్ రకానికి రూ. 1750, తేమ 17 శాతం ఉండాలని రైతులు సూచించారు. ఈ కార్యక్రమంలో నారాయణ రెడ్డి భూమా రెడ్డి చిలువేరు రాము మల్లేష్ యాదవ్ మరియు గ్రామ రైతులు పాల్గొని పంచడం జరిగింది మొక్కజొన్న కింటాలు 1,700 మరియు తేమ శాతం 14 ఉండేటట్టు చూసుకొని రైతులు తీసుకురావాలని వ్యక్తం చేయడం జరిగింది పిఏసిఎస్ మల్లాపూర్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు నేటివరకు ఇరవై ఒక్క వేల క్వింటాళ్ల కొనుగోలు చేసి మార్క్ ఫెడ్ గోదాంకు పంపడం జరిగింది దాదాపు 150 మంది రైతులకు సంబంధించి నటువంటి రిపోర్ట్స్ కలెక్ట్ చేసి వారికి డబ్బులు బ్యాంకులో డబ్బులు జమ చేయడానికి కోసం ఆఫీస్ కు రిపోర్ట్ పంపడమైనది మిగతా రైతులరిపోర్ట్ కూడా దీపావాలి తర్వాత వారి డబ్బులు జమ అయ్యేవిధంగా చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# పాలకుర్తి నియోజకవర్గంలో స్థానికేతరుల హవా..!

◆ఓటమే ఎరుగని ఎర్రబెల్లికి ఈసారి ఓటమి తప్పదా?

◆పాలకుర్తిలో మూడు దశాబ్దాల పైనే ఆధిపత్యం చెలాయిస్తున్న "వెలమలు"

◆3 సార్లు స్థానికేతరులే శాసనసభ్యులు





తొర్రూరు, నవంబర్ 8 (ప్రజా పాలన): పాలకుర్తి (చెన్నూరు) నియోజకవర్గాన్ని మూడు దఫాల నుంచి స్థానికేతరులే నియోజకవర్గాన్ని పాలిస్తున్నారు. ఎందుకంటే, ఈ నియోజకవర్గం జనరల్ స్థానం కాబట్టి పక్క నియోజకవర్గాల నుంచి పాలకుర్తికి వచ్చి పోటీ చేస్తున్నారు. ఇప్పటి వరకు యతిరాజారావు కుటుంబం మినహాయించి అందరూ స్థానికేతరులే కావడం గమనార్హం. మొదటిసారి 2004లో దుగ్యాల శ్రీనివాస రావు టిఆర్ఎస్ పార్టీ తరుపున గెలిచిన మొదటి స్థానికేతరుడు, 2009 లొ రెండవ సారి ఎర్రబెల్లి దయాకర్ రావు టిడిపి పార్టీ తరుపున గెలిచిన రెండవ స్థానికేతరుడు, 2014 లో కూడా టిడిపి పార్టీ తరుపున ఎర్రబెల్లి రెండవసారి గెలిచి టీఆర్ఎస్ పార్టీలో చేరి ఇప్పుడు కూడా తాజాగా ఎర్రబెల్లి మూడవసారి టీఆర్ఎస్ తరుపున ఎన్నికల బరిలో నిలుస్తున్నాడు. నిజానికి ఎర్రబెల్లి గురించి చర్చిస్తే వర్ధన్నపేట నియోజకవర్గం నుండి పాలకుర్తి నియోజకవర్గానికి వచ్చి నియోజకవర్గాన్ని ఏమి అభివృద్ధి చేసిన దాఖలాలు లేవని స్థానిక ప్రజలు అంటున్నారు. వర్ధన్నపేటను అభివృద్ధి చేసినట్లు పాలకుర్తి నియోజకవర్గాన్ని కూడా అభివృద్ధి చేస్తాడని ఆశతో ఓట్లు వేసి గెలిపించారు పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు. కానీ మొదటి సారి పాలకుర్తికి ఎమ్మెల్యే అయినప్పుడు ఎందుకు అభివృద్ధి చేయలేదని ప్రశ్నించకముందే తెలంగాణ కోసం నిరాహార దీక్షలు గొడవల్లో అభివృద్ధి చేయలేకపోయానని నేను ప్రతిపక్ష పార్టీ టిడిపిలో ఉండటం వల్ల పనులు చేయలేక పోయానని తప్పులు ఒప్పుకుని ఈసారి తనను గెలిపిస్తే తప్పక అభివృద్ధి చేస్తానని చెప్పేసరికి రెండవసారి 2014లో కూడా అధికారాన్ని కట్టబెట్టారు. కానీ ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోలేకపోయాడు ఎర్రబెల్లి. ఆయన హయాంలో పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి మాత్రం శూన్యం! ఈసారి కూడా ఓటు అడుగుతున్నారంటే చాలా వరకు పనులు చేయాలని అనుకున్నాను కానీ ఒక్క పని కూడా పూర్తి కాలేదు, శంకుస్థాపనలకే నోచుకున్నాయి, ఎందుకంటే తొమ్మిది నెలల ముందే అసెంబ్లీ రద్దు కావడం వల్ల పనులు చేయలేకపోయానని సాకులు చెబుతూ మళ్లీ అధికారాన్ని కట్టబెడితే ఈసారి తప్పక చేస్తానని వాగ్దానాలు ఇస్తున్నాడు. ఈనియోజకవర్గ ప్రజలు రెండు సార్లు నమ్మి గెలిపించినాకూడా నమ్మకాన్ని నిలబెట్టుకోలేకపోయాడు ఎర్రబెల్లి. మూడవసారి కూడా నమ్మేటంత వెర్రి వారు కాదు ఈ నియోజకవర్గ ఓటర్లు అని కొందరు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ సారి వెలమలను కాకుండా రెడ్లను గెలిపించాలనే ఆలోచనలో ఓటర్లు ఉన్నట్లు నియోజకవర్గంలో గుసగుసలు వినిపిస్తున్నాయి.

ఇకపోతే నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుండి మరో స్థానికేతరుడు జంగా రాఘవరెడ్డికి పార్టీ నుండి టికెట్ ఖాయం కాకపోయినా టిక్కెట్ తనకే వస్తుందనే ధీమాతో నెలరోజుల క్రితం నుంచే ప్రచార రథాలను సిద్ధం చేసుకుని నియోజకవర్గంలో ప్రచారంలో పాల్గొంటున్నాడు. జంగా రాఘవరెడ్డి 2012 లొ వరంగల్ డిసిసి బ్యాంక్ చైర్మెన్ కావడం వల్ల నియోజకవర్గ ప్రజల్లో సుస్థిరమైన స్థానం సంపాదించుకున్నారు. పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు బ్యాంకుకు లోన్ల కోసం డబ్బులు డ్రా చేసుకోవడం కోసం వెళ్లినప్పుడు అందరితో స్నేహపూర్వకంగా ఉంటూ నియోజకవర్గంలో పలుకుబడి పెంచుకుని ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నా, రెండవ స్థానికేతరుడైన జంగా రాఘవరెడ్డి, నియోజకవర్గంలో ఎక్కడ మీటింగులు సభలు పెట్టినా జంగా మాట్లాడే మాటలు ఇవే గడచిన సంవత్సరాలలో వెలమలు పాలించారు, చెన్నూరు నియోజకవర్గం నుంచి పాలకుర్తి నియోజకవర్గానికి మారిన అభివృద్ధి మాత్రం చేయలేదని చెబుతూ ప్రజలను తనవైపు మళ్లించుకునే ప్రయత్నం చేస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారని తెలుస్తోంది. ఈసారి తనకు అధికారాన్ని ఇచ్చి చూడండని, అభివృద్ధి చేయకపోతే నన్ను నిలదీసి అడగండని సవాలు విసురుతూ ప్రసంగాన్ని మొదలు పెడుతున్నాడు జాంగా. ఇక అసలు విషయానికి వస్తే, చెన్నూరు నియోజకవర్గం అయిన మొదటి సారి ఎస్సీ అభ్యర్థి ఎమ్మెల్యే అయ్యాడు, ఆ తరువాత దాదాపు ముప్పై ఐదు సంవత్సరాల నుండి చెన్నూరు, పాలకుర్తి నియోజకవర్గాలు వెలమల ఆధిపత్యంలోనే ఇప్పటికీ కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు రెండు సార్లు ఎర్రబెల్లిని గెలిపించినప్పటికీ, మొదటిసారి టిడిపి ప్రతిపక్ష పార్టీ కావడం వల్ల పనులు చేయలేకపోయానని, రెండవ సారి ఎమ్మెల్యే అయినప్పుడు తొమ్మిది నెలలు ముందే ప్రభుత్వాన్ని రద్దు చేయడం వల్ల చేయాల్సిన అభివృద్ధి చేయలేకపోయానని సాకులు చెబుతున్నాడని ప్రజలు అంటున్నారు. పంటలు చేతికి వచ్చిన తరువాత ఎస్ఆర్ఎస్పి కాలువలలో నీళ్ల విడుదల చేసి మొత్తం నేనే చేసాను, ఇన్ని ఎకరాలకు నీరందించాను అని చెప్పుకుంటుంటే ప్రజలు ఈ కాలువల నీళ్లు ఎంతమందికి ఉపయోగపడ్డాయో ఒక పదిమందిని ముందుకి వచ్చి చెప్పమనండి అని ప్రశ్నిస్తున్నారు. అందరికీ రైతు బంధు చెక్కులు ఇచ్చామని గొప్పలు చెప్పుకుంటున్నారని అవి కూడా సగం మంది సామాన్యులకు అందలేదని ప్రజలు లబోదిబోమని మొత్తుకుంటున్నారు. ఈ సాకులను ఆయుధంగా మలుచుకుని జంగా రాఘవరెడ్డి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఈ నియోజకవర్గ ప్రజలు మాత్రం ఎవరి మాటలు నమ్మకుండా వెలమలు, రెడ్లు అనే కాకుండా ఎక్కడి నుంచో వచ్చిన స్థానికేతరులను గెలిపించ కూడదని జనాభాలో రెండు శాతం లేని వెలమలను నమ్మి ముప్పై అయిదు సంవత్సరాలు అధికారాన్ని కట్టబెడితే బహుజనులకు, బీసీలకు ఒరిగింది ఏమీ లేదని అభిప్రాయపడుతున్నారు. అందుకే ఈసారి వెలమలు, రెడ్డిలను ఎవ్వరినీ గెలిపించకూడదని తెలుపుతున్నారు. ఈసారి బీసీలలో మంచి నాయకుడు వస్తే గెలిపించాలని మేధావులు, ఉద్యోగులు, బహుజనులు అందరూ అభిప్రాయపడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. బిసిలలో ఒక మంచి నాయకుడిని గెలిపిస్తే బహుజనుల అందరికీ మంచి జరుగుతుందని నియోజకవర్గ ప్రజల అంతర్మథనంగా తెలియవస్తోంది.

## "గ్రామం వైపు తిరిగి చూడని ప్రత్యేక అధికారి"

◆అధికారుల నిర్లక్ష్యంతో మరుగుదొడ్ల బిల్లుల చెల్లింపు ఆలస్యం

◆భేధాభిప్రాయాలు రావడానికి గల కారణం పర్సంటేజిలేనా?

◆ ఇద్దరి మధ్యలో బేదాభి ప్రాయాలతోనే ఈ సమస్య

◆గ్రామపంచాయతీ కార్యదర్శి పై పెత్తనాన్ని చెలాయిస్తున్న స్పెషల్ అఫిసర్

◆లబ్ధిదారులపై విరచుకుపడుతున్న గ్రామ ప్రత్యేక అధికారి

జోగులాంబ గద్వాల(రాజోలి)నవం బర్8(ప్రజాపాలన)రాజోలి మండలం ముండ్లదిన్నె గ్రామములో కొన్ని రోజుల నుండి మరుగుదొడ్ల బిల్లులు అందక అధికారుల మధ్యలో నలిగిపోతున్న మరుగుదొడ్ల లబ్ధిదారులు.వివరలోకేళితే గ్రామములో కొంత మంది మరుగుదొడ్లు నిర్మించుకొని బిల్లుల కొరకు వెళ్ళితే ఇపుడు ఇస్తాం అపుడు ఇస్తాం అనుకుంటూ కాలయాపన చేస్తున్న గ్రామ అధికారులు.గ్రామ పంచాయతీ కార్యదర్శి చెక్కులను లబ్ధిదారులకు అందచేస్తే వాటిపై సంతకం పెట్టడానికి గ్రామానికి స్పెషల్ ఆఫీసర్ గా రాజోలి మండల అర్.ఐ.గా ఉన్న నాగిరెడ్డి ని నియమించడముతో లబ్ధిదారుల ఆయన దెగ్గరకు వెల్లి సంతకాలు చేయండి అని కోరగా మీరేవరయ్యా ఇక్కడికి రావడానికి వాడు వచ్చి(గ్రామపంచాయతీ కార్యదర్శిని) చేయించుకొనిపోవలా మీరెందుకు వస్తారు.వాని ఇక్కడికి రమ్మానండి అని తోటి ఉద్యోగస్తుడిని చిన్నచూపుతో అందరి ముందు కించపరిచే మాటలతో ఇబ్బందులకు గురిచేస్తున్నట్టు సమాచారం.గ్రామ స్పెషల్ ఆఫీసర్ అయ్యివుండి గ్రామాన్ని సందర్శించకుండానే ఆయన ఎక్కడవుంటే అక్కడ కార్యదర్శి వెళ్లి సంతకాలు చేయించుకోవాలి అంటే కార్యదర్శి దానికి ససేమిరా అన్నట్టు వెల్లక పోవడంతో దానితో ఇద్దరి మధ్య విభేదాలు తలెత్తినట్టు,దీనికంతటికీ కారణం ఇద్దరి మధ్య పర్సంటేజిలే కారణమా!అన్న అనుమానం వ్యక్తం అవుతున్నట్టు సమాచారం.అందుకనే మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు చెక్కులను ఇవ్వడములో ఆలస్యం జరుగుతున్నట్టు సమాచారం.ఇంకా గ్రామములో ఉన్న సమస్యలపై ప్రత్యేకాధికారి గ్రామములోకి రాకుండా ఉన్నట్టుకుడా తెలుస్తున్నది.గ్రామములో త్రాగునీటి సమస్య,చేతిపంపుల మరమ్మత్తులు చేయించండి అని అడగగా గ్రామపంచాయతీ కార్యదర్శి నీవే చేయాలి అంటూ నిర్లక్ష్య సమాధానాలతో వ్యవహరిస్తున్నట్టు కొంతమంది గ్రామస్తుల సమాచారం.

నాగిరెడ్డి(గ్రామ ప్రత్యేక అధికారి)ని వివరణ కోరగా:- మరుగుదొడ్ల బిల్లులలో అనుమానం ఉన్నట్టు నాకు తెలుస్తున్నది.పంచాయతీ కార్యదర్శి నాదెగ్గరకు వచ్చి సంతకం చేయించుకొని పోవాలని ఆయన తమ వివరణ తెలిపారు.

## ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రచారంలో చురుకుగా పాల్గొనాలి:కోలన్





కుత్బుల్లాపూర్ (ప్రజాపాలన) గ్రేటర్ కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధి టిఎస్ఐఐసి కాలనీలోని కార్యాలయంలో బోయిని.వెంకటేష్ ఆధ్వర్యంలో 125 - గాజులరామారం డివిజన్ లోని లెనిన్ నగర్, అంబేద్కర్ నగర్ వివిధ బస్తీలకు చెందిన మహిళలు,మైనారిటీ సోదరిమణులు భారీగా ఎక్స్-ఎంపిపి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కోలన్ హన్మంతరెడ్డి మద్దతు తెలుపుతు రాబోవు ఎన్నికల్లో కోలన్ ను అత్యధిక మెజారితో తో గెలిపించే దిశగా పని చేస్తామని కె.హెచ్.ఆర్ సమక్షంలో చేరడం జరిగింది.నూతనంగా మద్దతు తెలుపుతున్న మహిళలను ,ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రచారంలో చురుకుగా ఒక సైనికునిలాగా పాల్గొనాలని గత పాలకులు,ఒకే కుటుంబానికి చెందిన వారు ప్రజలకు ఏమి చేయకుండా స్వార్థప్రయోజనాలకు అధికారాన్ని దుర్వినియోగం చేసిన విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని , నాకు ఈసారి అవకాశమిస్తే అభివృద్ధి ఏవిదంగా ఉంటుందో చేసిచూపెడదామని అన్నారు.ఈ కార్యక్రమంలో...బోయిని.వెంకటేష్ , విజయ లక్ష్మి , సుందరమ్మ, వెంకట్ రెడ్డి , లలిత , శిరీష, రాణి , లలితమ్మ , శ్రీధర్ రెడ్డి , దేవసేనమ్మ, శ్రావణి , గౌసియా, మీరా, ధనవతి, పల్లవి, రాము లమ్మ, ఫాతిమా, జమీనా, రాజేశ్వరి,సుజాత తదితరులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు...

# గబ్బిలం... ఇలా!



స్టెప్ 1: ఒరిగామి పేపర్‌ను చిత్రంలో చూపించిన విధంగా మడవండి
స్టెప్ 2: అన్‌ఫోల్డ్ చేయండి
స్టెప్ 3: మళ్లీ స్టెప్ 1ని వేరే భాగంలో రిపీట్ చేయండి
స్టెప్ 4: పడవ ఆకారంలోకి వచ్చేట్టు మడవండి
స్టెప్ 5: కాగితాన్ని ఫ్లిప్ చేసి మధ్యలోకి మడవండి
స్టెప్ 6: కాగితాన్ని కిందకు మడవండి
స్టెప్ 7: మళ్లీ రెక్కల గబ్బిలం రెక్కల ఆకారం వచ్చేట్టు పైకి మడవండి
స్టెప్ 8: చిత్రంలో చూపించిన విధంగా రెక్కల్ని సన్నగా మ?ధ్యలోకి మడవండి
అంతే గబ్బిలం రెడీ!

# చిన్ని

## మత్స్యాద్రిలో స్వాతి నక్షత్రం సందర్భంగా స్వామివారి కళ్యాణం



వలిగొండ ప్రజా పాలన:- పరిధిలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి గుట్టపై బుధవారం స్వాతి నక్షత్రం సందర్భంగా శ్రీ మత్స్యగిరి లక్ష్మినరసింహా స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆలయ కార్యనిర్వహణాధికారి గుత్తా మనోహర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ కెసిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి,డైరెక్టర్లు అంబటి మోహన్,తక్కల్లపెల్లి పద్మ,ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం



వలిగొండ ప్రజా పాలన:- కేంద్రంలోని బిసి కాలనీకి చెందిన తాళ్ల బుచ్చమ్మ అనారోగ్యంతో మ ృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులకు కుంభం ప్రేమలత శ్రీనివాస్ రెడ్డి సేవా సమితి ద్వారా ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ మండల ఓబిసి అధ్యక్షులు బొల్ల శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో బత్తిని లింగయ్య,పోలేపాక జానకిరాములు,కొండూరు సాయి,బత్తిని నగేష్,సైదులు,కనకబోయిన ఆంజనేయులు,తాళ్ల సత్తయ్య, బుంగమట్ల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## కథ

## బుద్ధొచ్చిందా... అల్లరి చిలకా?



పంచవన్నెల రామచిలక పచ్చని చెట్టుపై గూడు కట్టుకుని ఉంది. ముచ్చటగా ముద్దుగొలిపే ముగ్గురు పిల్లలు. దానిది చల్లని సంసారం. చక్కని సంతానం. చిన్నారి చిలకలు ముద్దుముద్దు మాటలతో మురిపిస్తున్నాయి.

ఒకనాడు పిల్లలకు ఆహారం తీసుకురావడానికి బయటకు వెళ్లింది. తల్లి తిరిగొచ్చే సమయానికి ఓ 'అల్లరిపిల్ల' గూటి నుంచి తల బయటకు పెట్టి చూస్తోంది. రంగు రంగుల సీతాకోక చిలుకల అందాలు, తెల్ల కుందేళ్ల గంతులు, పురివిప్పి నాట్యమాడే నెమలి సోయగాలు ఎంత అందం? ఎంత ఆనందం? అంటూ మురిసిపోతోంది. గూటికి తిరిగొచ్చిన తల్లి, పిల్ల చేష్టలకు మందలించింది.

'ఓ... నా ... చిట్టి తల్లీ... అలా తల బయటకు పెట్టి ఇంకెప్పుడూ చూడబోకమ్మా. కాలు జారి కింద పడవచ్చు. లేదా మన శత్రువులు హఠాత్తుగా వచ్చి ఎత్తికెళ్లవచ్చు. మీరు కూడా పెద్ద అయిన తర్వాత ఎంచక్కా నాలాగే బయటకు వెళ్లవచ్చు' అంటూ బుద్ధి చెప్పింది.మరునాడు తల్లి మేతకు వెళ్లింది. అమ్మ మాట లెక్కచెయ్యకుండా ఆ అల్లరిచిలక మెల్లగా తల బయటకు పెట్టి చూడటం ప్రారంభించింది. ఆకాశంలో తెల్ల హంసల్లా పరుగులు తీసే మబ్బులు. చల్లని పిల్లగాలి తెమ్మెరకు నాట్యం చేస్తున్న పువ్వులు. తన్మయత్వంతో తల మరింత ముందుకు జరిపింది. అదే సమయంలో ఒక్కసారిగా పెనుగాలి వీచింది. అల్లరి చిలక పట్టుతప్పి చెట్టు కిందున్న పుట్టమీద పడింది. చలి చీమలు దాని ఒంటిమీద పాకి కుట్టసాగాయి. 'కుయ్యో... మొర్రో' అంటూ గెంతడం ప్రారంభించింది. ఇంకా ఎగరడానికి రెక్కలు పూర్తిగా సహకరించలేదు. అప్పుడే మేత కోసం వెళ్లి తిరిగొస్తున్న తల్లి ఆ ద ృశ్యం చూసింది. పిల్లను తీసుకువెళ్లి దగ్గరలో ఉన్న కొలనులో ముంచింది. చిలక పిల్ల ఒంటి మీదున్న చలిచీమలు నీటిలో కొట్టుకుపోయాయి. గండం గడచి ప్రాణం గట్టెక్కినట్టెయ్యింది. చిలక పిల్లకు పెద్దల మాట వినకపోతే ఎంత ప్రమాదమో అర్థమై బుద్ధిగా నడుచుకోవడం నేర్చుకుంది.

### దారి కనుక్కోండి




### రంగులు వేయండి



## ప్రతి వ్యాపార, వాణిజ్య దుకాణాల ముందు డిస్ట్‌బిన్‌ల ఏర్పాటు

హైదరాబాద్ : జీహెచ్‌ఎంసీ పరిధిలోని అన్ని వ్యాపార, వాణిజ్య సంస్థలు, దుకాణాల ముందు ప్రత్యేకంగా రెండు డస్ట్‌బిన్‌లను ఏర్పాటు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని జీహెచ్‌ఎంసీ అధికారులను కమిషనర్ దానకిషోర్ ఆదేశించారు. స్వచ్ఛ సర్వేక్షణ్-2019 పై ఖైరతాబాద్ ఆస్కిలో జీహెచ్‌ఎంసీ అధికారులకు ప్రత్యేక వర్క్ షాప్ నిర్వహించారు. అడిషనల్, జోనల్, డిప్యూటి కమిషనర్లు, మెడికల్ ఆఫీసర్లు, ట్రాన్స్‌పోర్ట్ ఇంజనీర్లు, యు.సి.డి అధికారులు ఈ వర్క్‌షాప్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ దానకిషోర్ మాట్లాడుతూ ప్రతి దుకాణం ముందు తప్పనిసరిగా తడి, పొడి చెత్తను వేర్వేరుగా వేయడానికి రెండు డస్ట్‌బిన్‌లను ఏర్పాటు చేయాలనే నిబంధనలు ఉన్నప్పటికీ సక్రమంగా అమలు కావడంలేదని, ఈ విషయంలో ప్రతిఒక్కరూ విధిగా ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని కోరారు. నగరంలో భవన నిర్మాణ వ్యర్థాలను తొలగించేందుకు ఈ వారాంతంలోగా 200 టిప్పర్లను ఏర్పాటు చేస్తున్నామని, ప్రతిరోజు 600 ట్రిప్పులు నిర్మాణ వ్యర్థాలను తొలగిస్తాయని పేర్కొన్నారు. బహిరంగ మలమూత్ర రహిత నగరంగా హైదరాబాద్‌ను మరోసారి గుర్తింపు పొందడానికి విస్త ృత చర్యలు చేపట్టామని, దీనిలో భాగంగా సర్కిళ్లకు ఓ.డి.ఎఫ్ సర్కిళ్లను జీహెచ్‌ఎంసీ స్థాయిలో గుర్తింపును అందజేస్తామని తెలిపారు.

# వీరిలో అదృష్టవంతులెవరో..?



సండ్ర వెంకటవీరయ్య పిడమర్తి రవి నంబూరి

ప్రజాపాలన న్యూస్, కల్లూరు :: సత్తుపల్లి శాసనసభ ఎన్నికల్లో ఎవరికి వారే తీవ్రస్థాయిలో ప్రచారాలు ముమ్మరం చేస్తున్నారు. అయితే ఈ క్రమంలో ప్రధానంగా సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య గత రెండు పర్యాయాలుగా ఎంఎల్ఏగా పనిచేసారు. అయితే ఇప్పుడు కూడా సండ్ర (టిటిడి బోర్డు మెంబర్) సత్తుపల్లి నియోజకవర్గ ఎంఎల్‌గా బరిలో ఉన్నారు. ఆ తరువాత ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అధికార టీఆర్ఎస్ అభ్యర్థిగా సత్తుపల్లి నియోజకవర్గ బరిలో ఉన్నారు. మూడవ వ్యక్తి సత్తుపల్లి నియోజకవర్గ బిజేపి నంబూరి రామలింగేశ్వరరావు బరిలో ఉన్నారు. ఈ నేపధ్యంలో అధికార పార్టీ ముమ్మాటికీ సత్తుపల్లి నియోజకవర్గ టీఆర్ఎస్ అభ్యర్థి పిడమర్తి రవి విజయం కోసం తీవ్రస్థాయిలో మంత్రి తుమ్మల, ఎంపి పొంగులేటి, డిసిసిబి చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, మాజీ మంత్రి సీనియర్ నేత జలగం ప్రసాద్‌బాబు, డాక్టర్ మట్టా దయానంద్‌ల ఆధ్వర్యంలో పిడమర్తి విజయం తథ్యం అని పూర్తిస్థాయిలో శ్రమిస్తున్న విషయం విధితమే. అందరి చూపు కూడా సత్తుపల్లి నియోజకవర్గం వైపే ఉండటం గమనార్హం. ప్రధాన పార్టీలు టిడిపి, అధికార పార్టీలు తీవ్ర స్థాయిలో నువ్వా.. నేనా .. అన్నట్లు ఎవరి శైలిలో వారు తమ తమ ధీమాను గెలుపుపై చూపుతున్నారు. మరి ఈ అదృష్టం, ఈ నియోజకవర్గ ప్రజలు ఎవరికి తీర్పునిస్తారో డిసెంబర్ 11వ తేదీ దాకా ఆగాల్సిందే. ఈ ప్రధాన పార్టీలు ఎవరికే వారు మాదంటే మాదే గెలుపు అంటూ తమ తమ ధీమాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గ స్థాయిలో బెట్టింగులు కూడా జరుగుతున్నాయి. గతంలో అధికార పార్టీ అభ్యర్థి పిడమర్తి రవి విజయం నాదేనని పూర్తి విశ్వాసంలో ఉన్నారు. అలాగే మాజీ ఎంఎల్ఏ సండ్ర వెంకట వీరయ్య రెండు పర్యాయాలు గెలిచి, హ్యాట్రిక్ కోసం ఎదురుచూస్తున్నారు. ఏది ఏమైనా ఎంఎల్ఏగా ఎవరు గెలుస్తారో వేచి చూడాల్సి ఉంది.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నేరేడుచర్ల ప్రజా పాలన న్యూస్: నేరేడుచర్ల మండల కేంద్రంలో హుజూర్ నగర్ రోడ్ లో ఉన్న యువకులు పిసిసి అధ్యక్షులు కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి చేసిన అభివ ృద్ధి కార్యక్రమాలను యువకులు ఆకర్షితులై గురువారం నాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి గారి సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన యువత కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు అనంతరం ఈ సందర్భంగా మండల అధ్యక్షులు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం మాయమాటలతో మోసపూరిత వాగ్దానాలు ప్రజలను మోసం చేసి యువకులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని ఆ పార్టీకి ప్రజలు తగిన విధంగా గుణపాఠం చెప్తారని అని అన్నారు . హుజూర్నగర్ నియోజకవర్గంలో నేరేడుచర్ల మండలం ఎంతో అభివ ృద్ధి చేసిన ఘనత ఉత్తంకుమార్ రెడ్డి కి మాత్రమే దక్కుతుందని ఈ అభివ ృద్ధిని చూసి ప్రతి ఒక్కరు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వజ్రం శేఖర్ ఎంపీటీసీ ప్రకాష్ మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు శ్రీను వెంకన్న మచ్చ శ్రీను మోహన్ కోటేశ్వరరావు రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపునకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి



మధిర, నవంబర్ 8 : మధిర నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లింగాల కమల్‌రాజు గెలుపుకు ప్రతిఒక నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని బయ్యారం, అల్లీనగరం గ్రామాల్లో వారు పర్యటించి ప్రతిఒక్కరిని ఓటు అడుగుతూ లింగాల గెలుపుకు కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రాష్ట్రంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించటం జరిగిందని, ప్రతి ఒక కుటుంబానికి సంక్షేమ ఫలాలను అందించిన ఘనత కేసిఆర్‌కే దక్కిందని, కేసిఆర్ నాయకత్వంలో తిరిగి రానున్న ఎన్నికల్లో వందసీట్లు గెల్చి టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడనున్నదని, నాలుగున్నర సంవత్సరాల్లో 70సంవత్సరాలు పరిపాలించిన గత పాలకులు చేయనటువంటి అభివృద్ధిని కేసిఆర్ చేసి చూపించారని, ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వనటువంటి వాటిని కూడా ప్రజలకు మేలు చేకూరే విధంగా ప్రణాళికలను రచించి ప్రతిఒక్కరికి మేలు చేసిన ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వమని, రైతులకు రుణమాఫీ, 24గంటల విద్యుత్, రైతు బంధు, రైతు బీమా, గిట్టుబాటు ధరలను కల్పించి వారిని ఆదుకోవటం జరిగిందని, రానున్న ప్రభుత్వంలో మరిన్నీ పథకాలను ప్రజలకు లబ్ధి చేకూరే విధంగా ప్రవేశపెట్టనున్నట్లు, ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రైతుకు రూ.1లక్ష రుణమాఫీ, రూ.10వేలు రైతు బంధు, పండించి పంటకు గిట్టుబాటు ధర, నిరుద్యోగ యువతకు రూ.3016, ఫెన్షన్‌దారులకు రూ.2016, పెళ్లి చేసుకునే మహిళలకు రూ.10016లు అందించటంతో పాటు అన్ని కులాల ప్రజలు అభివృద్ధి చెందేలా రుణాలను మంజూరు చేసి వారిని ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయనున్నట్లు వారు తెలిపారు. కమల్‌రాజు గెలుపుకు ప్రతిఒక్కరూ కృషి చేస్తూ పనిచేయాలని వారు అన్నారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నుండి 20కుటుంబాలు టిఆర్ఎస్‌పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లింగాల కమల్‌రాజు, బొమ్మెర రామ్మూర్తి, దొండపాటి వెంకటేశ్వరరావు, చిత్తారు నాగేశ్వరరావు, దేవిశెట్టి రంగా, అరిగె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఒడి 102 వాహన సిబ్బంది సమస్యలు

# వెంటనే పరిష్కరించాలి: సిపిఐ

నేరేడుచర్ల ప్రజా పాలన న్యూస్: అమ్మ ఒడి 102 వాహన సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయ నాయుడు ప్రభుత్వాన్ని కోరారు జిల్లాలో5 అమ్మఒడి వాహనాలు ఉన్నాయని గర్భిణీ స్త్రీలకు ఏ అవసరం వచ్చిన వైద్యశాలలకు తీసుకువెళ్లేందుకు అమ్మ ఒడి పథకం కింద 102 వాహనాలను జీవీకే సంస్థ ఆధ్వర్యంలో వాహనాలు పనిచేస్తున్నాయి పనిచేస్తున్న డ్రైవర్ ఉదయం 9 గంటలకు విధుల్లో చేరి 8 గంటల డ్యూటీ చేసి దిగి పోవాల్సింది ఉండగా రిలీవర్ లేకపోవడంతో రోజుకు 12 గంటలు డ్యూటీ చేయాల్సి వస్తుందని ఆయన అన్నారు ఇంత చేస్తున్న వారికి వేతనం 9500 మాత్రమే ఇస్తున్నారని ఇంత తక్కువ జీతంతో కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా ఉంటుందని అమ్మఒడి వాహనాలు కనీసం రికార్డులు వివరాలను నమోదు చేయడానికి మరొక ఉద్యోగిని నియమించాలని ఉద్యోగుల సంఖ్య పెంచి పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతన చట్టం కింద నెలకు 18500 ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో జనార్ధన గౌడ వెంకన్న పసుపులేటి రామ్మూర్తి అంబటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే కాంగ్రెస్, టిడిపి పార్టీ నాయకుల సమావేశాన్ని విజయవంతం చేయండి

మధిర, నవంబర్ 8 : శుక్రవారం జరిగే కాంగ్రెస్, టిడిపి పార్టీ నాయకుల, కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలుగుదేశంపార్టీ మధిర మండల టిడిపి అధ్యక్షులు అయితం వెంకటేశ్వరరావు కోరారు. త్వరలో జరుగనున్న ఎన్నికల దృష్ట్యా పార్టీ అధిష్టానం ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీతో కుదిరినటువంటి పొత్తు దృష్ట్యా శుక్రవారం స్థానిక రెడ్డి గార్డెన్‌లో సమావేశాన్ని ఏర్పాటు చేయటం జరిగిందని, ఈ కార్యక్రమానికి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, రాష్ట్ర కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్, మధిర మాజీ శాసనసభ్యులు మల్లు భట్టివిక్రమార్క హాజరుకానున్నారని, ఈ సమావేశంలో ఎన్నికల్లో అనుసరించాల్సిన విషయాలపై చర్చించి నిర్ణయాలు తీసుకునేందుకు ఏర్పాటు చేయటం జరిగిందని, ఐక్యమత్యంతో పనిచేసి అధిష్టాన ఆదేశాలను పాటించేందుకే ఈ సమావేశాన్ని చేపట్టినట్లు వారు తెలిపారు.

# అంబరాన్నంటిన దీపావళి సంబరాలు



నేరేడుచర్ల ప్రజా పాలన న్యూస్ : దేశ ప్రాంత వర్ణ బేధం లేకుండా ఆబాలగోపాల సంతోషంగా జరుపుకునే పండుగ దీపావళి పండుగ ఈ పవిత్ర పర్వదినాన్ని బుధవారం దేశ వ్యాప్తంగా అత్యంత వైభవంగా నిర్వహించారు . భక్తిశ్రద్ధలతో పూజలు ఆచరించారు. దీనిలో భాగంగా దీపావళి పురస్కరించుకొని నేరేడుచర్ల పట్టణంలో మరియు గ్రామాలలో దీపాలు సంబరాలు అంబరాన్నంటాయి . ప్రతి ఇంటి ముందు లు గోరంత దీపాలతో కాంతులతో ప్రదర్శించిన అంధకారాన్ని అనంతాకాశం ఆవలకి తరిమెల ఈ పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు దీపాలు సందర్భంగా పట్టణం మరియు పలు ఆధ్యాత్మిక శోభతో మురిసింది తోరణాలతో ప్రతి ఇల్లు దేదీప్యమానంగా వెలిగే దీపాల పండుగ కావడంతో ప్రజలు సంస్కృతి సంప్రదాయాలకు పెద్ద పీట వేస్తూ వెలిగించి లక్ష్మీదేవిని ఆహ్వానించారు చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాత్రి 8 గంటల నుంచి 10 గంటల వరకు అంటే రెండు గంటలు మాత్రమే టపాసులు కాల్చాలని నిబంధన ఉండటంతో పది గంటలకే టపాసులు చప్పుడు ముగిసింది ఈ ఏడాది చైనా క్రాకర్స్కుప్రజలకు దూరంగా ఉన్నారు ధర తక్కువ శబ్దం ఎక్కువగా వచ్చే ఈ టపాసులను కాల్చేందుకు ఒకప్పుడు ప్రజలు ఆసక్తి చూపేవారు. పర్యావరణానికి హాని కలిగించే ఇటువంటి టపాసులు కాల్చవద్దని మరియు కొనుగోలు చేయవద్దని ఇటీవల సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం సత్ఫలితాలను ఇచ్చింది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజలు ఈ కాకరను వినియోగాన్ని తగ్గించారు పండుగను పర్యావరణ రహితంగా జరుపుకునేందుకు ప్రజలు ఆసక్తి కనబరిచారు మట్టి ప్రమిదలకు జై కొట్టారు దీపావళి పండుగను దీపాల వెలుగులో ఘనంగా జరుపుకున్నారు.

## బీర్పూర్‌లో డా: సంజయ్ ఎన్నికల ప్రచారం



బీర్ పూర్: నవంబర్ 08 (ప్రజా పాలన) బీరుపూర్ మండల కేంద్రంలో పలు గ్రామాల్లో గురువారం జగిత్యాల టి.ఆర్.ఎస్. అభ్యర్థి డా: సంజయ్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కమ్మునూర్ మంగెల చిత్రవేణిగూడెం కండ్లపెల్లి గ్రామాల్లో టి.ఆర్.ఎస్.ప్రభుత్వం చేపడుతున్న అభివ ృద్ధి చూసి మళ్లి కెసిఆర్ ను ముఖ్యమంత్రి ని చేయాలని కోరారు. ఎమ్మెల్యే గా గెలిపించాలని అయన అన్నారు. అయన వెంట ముప్పాల రాంచందర్ రావు కొలుముల శారదా ఘర్షకుర్తి రమేష్ వినోద్ కృష్ణారావు చిర్నేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



వలిగొండ అక్షరం న్యూస్ : మండల కేంద్రంలోని బిసి కాలనికి చెందిన తాళ్ల బుచ్చమ్మ అనారోగ్యంతో మ ృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులకు ఫైళ్ల ఫౌండేషన్ ద్వారా 10,000/- వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ గంగదారి రాములు,మామిడ్ల రత్నయ్య, ఫైళ్ల భీమార్జున్ రెడ్డి,సోమనబోయిన సతీష్,రమేష్, పోలేపాక భిక్షపతి,కూర రవీందర్,భువనగిరి రవి తదితరులు పాల్గొన్నారు.

# కారు జోరు.. ప్రచార హెూరు



నారాయణఖేడ్, కంగ్టి, ప్రజాపాలన: నారాయణఖేడ్ టీఆర్ఎస్ అభ్యర్థి మహారెడ్డి భూపాల్ రెడ్డి ప్రచారంలో ఊరూరు తిరుగుతూ ఖేడ్ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల్లో మరో సారి టీఆర్ఎస్ జెండా ఎగురవేయాలనే పట్టుదలతో ఖేడ్ ప్రజల మన్ననలు పొందుతూ ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. ఇందులో భాగంగానే గురువారం ఖేడ్ మండల పరిధిలోని ఆబ్బె%శీ%ధ గ్రామ పంచాయితీ తండాలో ఖేడ్ టీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఎం.భూపాల్ రెడ్డి ప్రచారంలో భాగంగా ఆబ్బె%శీ%ద తండాలో మహిళలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. గిరిజనానులు మంగళహార తులతో తిలకం దిద్ది ఆశీర్వదించారు. ప్రచారంలో మాట్లాడుతూ..... గత రెండు సంవత్సరాలుగా ఖేడ్ నియోజకవర్గం ఎంతో అభివ ృద్ధి చేశానని ఆయన అన్నారు. గత 60 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్, టీడీపీలు ఖేడ్ ను అభివ ృద్ధిలో వెనుక వేశారని, ఇక్కడ అభివ ృద్ధి చేయని దద్దమ్మలు మహాకూటమిగా శత్రువులు ఇప్పుడు మిత్రులుగా మారారని విమర్శించారు."అభివ ృద్ధికి అండగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. మరో సారి కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. తండాలను గ్రామ పంచాయతీగా చేసిన ఘనత టీఆర్ఎస్ దేనాని అన్నారు. తెరాస హయాంలోనే అనేక అభివ ృద్ధి కార్యక్రమాలు జరిగాయని అన్నారు. కెసిఆర్ నాయకత్వంలోనే తెలంగాణ అభివ ృద్ధి సాధ్యమని రాష్ట్రంలో టీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు. కాంగ్రెస్, టీడీపీ పార్టీల టీఆర్ఎస్ లో చేరిక ఖేడ్ మండల పరిధిలోని కింది తండాలో కాంగ్రెస్, టీడీపీ పార్టీకి చెందిన నాయకులు 50 మంది వరకు భూపాల్ రెడ్డి సమక్షంలో టీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు.. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ప్రభాకర్, ఎంపీటీసీ సంజు, ఎస్సి, ఎస్టీ విజిలెన్సు రవీందర్ నాయక్, రామచం దర్, సుభాష్ రావు, రవీందర్ నాయక్, తెరాస నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

●లారీ,రెండు టాటా ఏసీ ట్రాలీలు సీజ్

●నిందితులపై కేసు నమోదు

చిట్యాల7( ప్రజా పాలన) మండలంలోని జూకల్ గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న 250 క్వింటాలు రేషన్ బియ్యాన్ని బుధవారం తెల్లవారుజామున పట్టుకున్నట్లు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు. అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారనే ముందస్తు సమాచారం మేరకు గ్రామంలో విజిలెన్స్ అధికారులు, రెవెన్యూ అధికారులు, స్థానిక పోలీస్ ఆధ్వర్యంలో తనిఖీలు చేయగా 250 క్వింటాలు రేషన్ బియ్యాన్ని సీజ్ చేసి లారీని రెండు టాటా ఏసీట్రాలీలను స్టేషన్కు తరలించి మండలంలోని జూకల్ గ్రామానికి చెందిన సురాబు రవీందర్, గ జనాల విజేందర్, రేగొండ మండలంలోని కోటంచ గ్రామానికి చెందిన డ్రైవర్ జూపాక మహేష్, లారీ డ్రైవర్ మహారాష్ట్రకు చెందిన అన్వర్, మహమ్మద్ ఖాన్ పటన్ లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలలో చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గ్రామాల్లో అక్రమ వ్యాపారాలు, చట్ట వ్యతిరేకమైన పనులు జరిగితే తమకు వెంటనే చేయాలని ఎస్సై అనిల్ కుమార్ కోరారు.

## ధర్మపురి కాంగ్రెస్ అభ్యర్థి - వడ్లూరి లక్ష్మణ్ కుమార్



### టిపీసీసీ మెంబర్ చుక్క శంకర్రావు

వెల్గటూర్: నవంబర్ 08(ప్రజాపాలన): తాజా సమాచారం ప్రకారం ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధిష్టానం నిర్ణయించిందని పీ.సీ.సీ మెంబర్ చుక్క శంకర్రావు తెలిపారు. 09-11-2018 నుండి వెల్గటూర్ మండలంలోని ప్రసిద్ధిగాంచిన శాతవాహనుల మొదటి రాజధాని కోటిలింగాల పార్వతి కోటేశ్వర స్వామి దేవస్థానంలొ ప్రత్యేకంగా పూజలు చేసుకొని ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తారని శంకర్రావు తెలియజేసినారు. వెల్గటూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లూరి రామచంద్రన్ గౌడ్ కోటేశ్వర స్వామి కి లక్ష్మణ్ కుమార్ విజయం కోసం మూడు కట్టు తారని శంకర్రావు తెలియజేశారు. శుక్రవారం రోజు ఉదయం 7 గం.కి కాంగ్రెస్ పార్టీ గడప గడప ప్రచారం చేయడానికి మాజీ జెడ్పి చైర్మన్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వస్తున్నారు అని చుక్క అన్నారు. కావున వెల్గటూర్ మండలంలోని ప్రతి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని లక్ష్మణ్ కుమార్ కు అధిక మెజార్టీ వచ్చే విధంగా నాయకులు కార్యకర్తలు క ృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చల్లూరి రామచంద్రం గౌడు, యువత అధ్యక్షులు గుండా టి సందీప్ రెడ్డి, వెల్గటూర్ సింగిల్విండో అధ్యక్షులు గొల్ల తిరుపతి, మాజీ సర్పంచ్ గుండేటి జితేందర్ రెడ్డి, రాందేవ్ కోటయ్య పంబాల రాజేందర్, గుమ్ముల సతీష్, గుమ్ముల అజయ్, మెరుగు మురళి, చుక్క శంకర్రావు వెంబడి ఉన్నారు.



## తెరాస నుండి కాంగ్రెస్ లోకి చేరికలు

### జంగాను బంఫర్ ఆఫర్ మెజార్టీ తో గెలిపిస్తాం

కొడకండ్ల:- కొడకండ్ల మండలం నర్సింగపురం,రంగాపురం గ్రామాలలో నీ తెరాస నాయకులు పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జంగా రాఘవ రెడ్డి సమక్షంలో తెరాస నుండి కాంగ్రెస్ పార్టీలోకి నర్సింగాపురం, రంగాపురం,గ్రామాలకు చెందిన ముఖ్య కార్యకర్తలు పనస అంతయ్య(వార్డ్ మెంబర్), గుర్రం లింగయ్య (వార్డ్ మెంబర్), బురుగు ఉప్పలయ్య, దిడ్డి వెంకట్రాములు చేరారు. అనంతరం వారు మాట్లాడుతూ తెరాస ప్రభుత్వం తమకు మోసం చేసిందని కాంగ్రెస్ పార్టీ తోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుంద ని అన్నారు. ఈ కార్యక్రమం లో రాజు, సోమ నర్సయ్య, రమేష్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కూన శ్రీశైలంగౌడ్‌కు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



కుత్బుల్లాపూర్, నవంబర్ 08, (ప్రజాపాలన): దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ కు పలువురు నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో నాయకులు గడ్డం రాజేందర్‌రెడ్డి, మోటే శ్రీనివాస్‌యాదవ్, రశీద్‌బేగ్, వెంకటేష్‌యాదవ్, మల్లారెడ్డి, నాయకులు, అభిమానులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రగతిని గుర్తించిన ప్రజలు - కొప్పుల ఈశ్వర్





వెల్గటూర్: నవంబర్ 08(ప్రజా పాలన) మండలంలోని గుల్లకోట, చర్లపల్లి, కొండాపూర్, కుమ్మర పెల్లి గ్రామాలలో ధర్మపురి తె.రాస అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ వెల్గటూర్ ఎం.పీ.పీ పొనుగోటి శ్రీనివాసరావు తో కలిసి ఎన్నికల ప్రచారం లో భాగంగా తాను చేసిన అభివ ృద్ధిని ప్రగతి పుస్తక రూపంలో ముద్రించి గ్రామ గ్రామానికి ఏ ఏ పనులు చేసిన వివరాలు ప్రజల ముందు ఉంచి ఓట్లను అభ్యర్థించారు. గుల్లకోట సబ్ స్టేషన్ నుండి చర్లపల్లి అమరవీరుల స్తూపం వరకు బైక్ రాలి నిర్వహిం చారు. గుల్లకోట, కొండాపూర్ గ్రామాలలో కొప్పుల ఈశ్వర్ కు ఎం.పీ.పీ పొనుగోటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ వైస్ ఎం.పీసపీ రంగు సత్తయ్య మండల తె.రా.స అధికార ప్రతినిధి పత్తిపాక వెంకటేష్, ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షులు కొప్పుల సురేష్ కోటిలింగాల దేవస్థానం చైర్మన్ పదిరేనారాయణరావు, యువత అధ్యక్షులు ఎం.డి రియాజ్, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు గంగారాం ఉపాధ్యక్షులు పడితే నారాయణ, గుండాటి రామ్ రెడ్డి,సిగిరి ఆనందం, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు లక్కాకుల శ్రీనివాస్, తె.రా.స మాజీ పార్టీ అధ్యక్షులు ఎలెటి చంద్రారెడ్డి, మండల కో ఆప్షన్ మెంబర్ ఎం.డి సలీం, ఉప్పల లచ్చయ్యా, మాజీ సర్పంచ్ సింహాచలం జగన్, సుంచు మల్లేశం, పొన్నం తిరుపతి గౌడ్, జిల్లెల్ల కనకయ్యా, మాజీ నీటి సంఘం అధ్యక్షులు రావు సుగ్రీవ రావు, గెల్లిశెకర్ , జూపాక కుమార్, గంటల రాజేందర్, పెద్దూరు భరత్ కుమార్, బందెల రాజు, కొండాపూర్ ముదిరాజ్ యువత సంఘం అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

### కెసిఆర్ నిరంకుశ పాలనతో

## ప్రజలకు ఒరిగింది ఏమి లేదు

### మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి గూడ ఐలయ్య



కుత్బుల్లాపూర్, నవంబర్ 08, (ప్రజాపాలన): కెసిఆర్ నిరంకుశ పాలనతో ప్రజలకు ఒరిగింది ఏమి లేదని మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి గూడ ఐలయ్య అన్నారు. గురువారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మగ్దూంనగర్‌లో ఇంటింటికి తిరిగి కెసిఆర్‌ను ఓడించాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమానికి ఆయనతో పాటు సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె.యేసురత్నంలు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కెసిఆర్ ఓటమిని కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు సైనికులా పని చేయాలన్నారు. పారిశ్రామిక వాడ ప్రాంతంలో కార్మికుల కోసం నిరంతరం పని చేసి దున్నేవానికి భూమి, ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు, కూడు గూడు కల్పించిన సిపిఐని అదరించాలన్నారు. గురుకుల పాఠశాల, ప్రభుత్వ ఆసుపత్రి, ఆర్‌టీసి డిపో నిర్మాణం, సిపిఐతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జి.వరమ్మ, శాఖ కార్యదర్శి బండి యాదగిరి, ఎఐవైఎఫ్ కె.మహేష్, శ్యామ్, మురళీ, ఎక్బాల్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## టీబీసీ ఐకాస మేడిపెల్లి మండలాధ్యక్షునిగా - కుంట మహేష్



జగిత్యాల: నవంబర్ 08 (ప్రజాపాలన) తెలంగాణ బీసీ సంక్షేమ ఐక్య కార్యాచరణ సమితి మేడి పెల్లి మండలాధ్యక్షునిగా మండలంలోని మాచాపూర్ గ్రామానికి చెందిన కుంట మహేష్ ను నియమించినట్లు ఆసంఘం రాష్ట్ర అధ్యక్షుడు హరిఆశోక్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. సంఘం రాష్ట్ర నాయకులు చిందం మనోహర్ ,చిలుక రమేష్ ,బండారి విజయ్ లసిఫార్సు మేరకు గత దశాబ్దా కాలంగా బీసీ సమస్యల పరిష్కారం ,సంక్షేమ కొరకు క ృషి చేస్తున్న కుంట మహేష్ ను గుర్తించి ఈపదవిలో నియమించినట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా మహేష్ మాట్లాడుతూ మండలంలోని టీబీసీ ఐకాస సంఘ బలోపేతానికి క ృషి చేస్తూ ,బీసీల సమస్యల సాధనకు రాజీలేని పోరాటం చేస్తానని, తన నియమకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు హరిఆశోక్ కుమార్ ప్రత్యేక క ృతజ్ఞతాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మెట్ పెల్లి డివిజన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, మేడిపెల్లి మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు మార్గం నర్సరెడ్డి ,గంగారాజం తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీని గెలిపించండి : టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కె.ఎం.ప్రతాప్



కుత్బుల్లాపూర్, నవంబర్ 08, (ప్రజాపాలన): అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పలు సంక్షేమ పథకాలను అమలుపరిచిన టిఆర్ఎస్ పార్టీని రానున్న ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కె.పి.వివేకానంద్‌ను అత్యధిక మేజార్టీతో గెలిపించాలని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కె.ఎం.ప్రతాప్ అన్నారు. జీడిమెట్ల డివిజన్ పరిధిలోని దండమూడి ఎన్‌క్లేవ్‌లో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ వాసులు ఎదుర్కోంటున్న సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించిన ఘనత టిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి కిరణ్‌కుమార్, యూత్ అధ్యక్షులు శ్రీనివాస్‌యాదవ్, వార్డు కమిటీ సభ్యులు బైరి అనిల్‌కుమార్‌గౌడ్, నల్లా వేణుగోపాల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ ప్రభుత్వం మోసపూరిత మాటలతో ప్రజలను మోసం చేసింది

### కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్



కుత్బుల్లాపూర్, నవంబర్ 08, (ప్రజాపాలన): టిఆర్ఎస్ ప్రభుత్వం మోసపూరిత మాటలతో ప్రజలను మోసం చేసిందని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. గురువారం గాగిల్లాపూర్ గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేకనే ముందస్తు ఎన్నికలకు వెళ్ళిందన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. మహకూటమి అభ్యర్థి అయిన తనను అత్యధిక మేజార్టీతో గెలిపిస్తే గ్రామాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అనంతరం గ్రామ వాసులు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మీ గెలుపుకు కలిసికట్టుగా పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డి.పోచంపల్లి సర్పంచ్ రాముగౌడ్, నాయకులు నవీన్‌రెడ్డి, సెల్వారెడ్డి,లక్ష్మణ్,విజయ్, ప్రసాద్, మోహన్‌నాయక్, అశోక్,శ్రీనివాస్,భాస్కర్‌రెడ్డి, బోజ్యానాయక్, కాశీ, తదితరులు పాల్గొన్నారు.

## నేడు చాప్టాకేలో బారడీ పోచమ్మ ఉత్సవాలు



కంగ్టి,ప్రజాపాలన:మండల పరిధిలోని చాప్టా కే గ్రామంలో నేడు(శుక్రవారం)రోజున ఊరి చివర ఉన్న స్థానిక శ్రీ భారడీ పోచమ్మ ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ భాద్యులు పట్వారి సాయిలు,మధు తెలిపారు.ఉత్సవాల్లో భాగంగా గ్రామ ప్రజలు ఆడపడుచులు కళాశాలతో నిండు బిందెల బోనం మరియు ఎడ్ల బండ్లతో ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు.మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేయాలనీ వారు కోరారు.

# దీవించండి : టీఆర్ఎస్ ఆభ్యర్థి మహారెడ్డి భూపాల్ రెడ్డి



కంగ్టి,ప్రజాపాలన :నారాయణఖేడ్ టీఆర్ఎస్ ఆభ్యర్థి మహారెడ్డి భూపాల్ రెడ్డి ప్రచారంలో ఊరూరు తిరుగుతూ ఖేడ్ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల్లో మరో సారి టీఆర్ఎస్ జెండా ఎగురవేయాలనే పట్టుదలతో ఖేడ్ ప్రజల మన్ననలు పొందుతూ ప్రచారంలో ముందుకు సాగుతున్నారు.ఇందులో భాగంగానే గురువారం కంగ్టి మండల పరిధిలోని హంగిర్గా గ్రామంలో ఖేడ్ టీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఎం.భూపాల్ రెడ్డి ప్రచారంలో భాగంగా మహిళలు ఆయనకు ఘన స్వాగతం పలికారు.మహిళలు మంగళహారతులతో తిలకం దిద్ది ఆశీర్వదించారు.ప్రచారంలో మాట్లాడుతూ..... గత రెండు సంవత్సరాలుగా ఖేడ్ నియోజకవర్గం ఎంతో అభివ ృద్ధి చేశానని ఆయన అన్నారు.గత 60 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్,టీడీపీలు ఖేడ్ ను అభివ ృద్ధిలో వెనుక వేశారని, ఇక్కడ అభివ ృద్ధి చేయని దద్దమ్మలు మహాకూటమిగా శత్రువులు ఇప్పుడు మిత్రులుగా మారారని విమర్శించారు."అభివ ృద్ధికి అండగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.మరో సారి కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు.తండాలను గ్రామ పంచాయతీగా చేసిన ఘనత టీఆర్ఎస్ దేనాని అన్నారు.తెరాస హయాంలోనే అనేక అభివ ృద్ధి కార్యక్రమాలు జరిగాయని అన్నారు.కెసిఆర్ నాయకత్వంలోనే తెలంగాణ అభివ ృద్ధి సాధ్యమని రాష్ట్రంలో టీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు.

. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు విట్టల్ రెడ్డి,రైతు సమన్వయ అధ్యక్షులు సత్యపాల్,సంగప్ప,సైక్ అహమద్,అంజి రెడ్డి,శ్రీకాంత్, క ృష్ణ ముదిరాజ్ బస్వారాజ్ సంజు,ఎస్సి,ఎస్టీ విజిలెన్సు రవీందర్ నాయక్ తెరాస నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా బీరప్ప పండుగ



కంగ్టి,ప్రజాపాలన:కంగ్టి మండల పరిధిలోదీపావళిని పురస్కరించుకొని నాగంపల్లి గ్రామంలో కురుమలు తమ దైవం బీరప్ప పండుగను ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.దీపావళిని కురుమలు ఐదు రోజులు ఘనంగా జరుపుకొం టారు. గొర్రె పిల్ల, పొట్టేలుకు పెళ్లి చేసి పండుగను ప్రారంభిస్తారు.ఈ కార్యక్రమంలో నాగంపల్లి కురుమ సంఘం అధ్యక్షులు బిరుగొండ,చంద్రు గొండ,మల్గొండ, సంజు గొండ,శివరాం గొండ,రఘునాథ్,పండరి గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేను పార్టీలు మారాను..! కానీ, ప్రజా ధనాన్ని దోచుకోలేదు

### -బిఎల్ఎఫ్ నేత మోహన్ లాల్



మహబూబాబాద్ బ్యూరో, నవంబర్ 8 (ప్రజా పాలన): తాను పార్టీలు మారానని, ప్రజా సేవ చేయాలనే ధ ృడ నిశ్చయంతోనే పార్టీల తరుపున ప్రజలకు సేవ చేసే భాగ్యం కోసమే తాను పార్టీలు మారాల్సొచ్చింది తప్పితే, గతంలో ఎక్సయిజ్ కమీషనర్ గా ఉద్యోగ నిర్వహణలో కానీ, రాజకీయ రంగ ప్రవేశం చేసిన నాటి నుండి కానీ ఎక్కడా భూదందాలు కానీ, ప్రజా ధనాన్ని దోచుకోవడం కానీ మరే ఇతర అక్రమాలలో కానీ తాను పాల్గొన్నది లేదని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ (బిఎల్ఎఫ్) మహబూబాబాద్ ఎంఎల్ఏ అభ్యర్థి బాణోతు మోహన్ లాల్ తెలిపారు. ప్రజా పాలన ప్రతినిధితో ప్రత్యేకంగా ముచ్చటించిన ఆయన పై విధంగా స్పంచించారు. నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి నాయకుడు తమ పాలకుడిగా కావాలో తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని, అవినీతి నాయకుడు, భూదందాలు, ప్రజా ధనాన్ని స్వాహా చేసే నాయకులు, కాంట్రాక్టర్ ల దగ్గర నుండి పర్సెంటేజ్ లు తీసుకొని ప్రజా శ్రేయస్సు గాలికొదిలేసే నాయకుడు కావాలా? నిరంతరం ప్రజా శ్రేయస్సు, అభివ ృద్ధిని కాంక్షించే నిజాయితీ, క్రమశిక్షణ కలిగిన నాయకుడు కావాలా? అని ఆలోచించి ప్రజలు ఓటు వేయాల్సిందిగా ఆయన ప్రజలను కోరారు.

## అచ్చంపేటలో ఘనంగా రేవంత్ జన్మదిన వేడుకలు

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ వారి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బైకు ర్యాలీ కాంగ్రెస్ పార్టీ ఆఫీసు నుండి జుమ్మా మాజీదు వరకు కాంగ్రెస్ కార్య కర్తలు పెద్ద ఎత్తున బైకులతో భారీ ర్యాలీ తియ్యడం జరిగింది తదనంతరం అంబేద్కర్ బొమ్మ వరకు బైక్ ర్యాలీ ద్వారా విచ్చేసి అంబేద్కర్ బొమ్మ వద్ద నలభై తొమ్మిది వ జన్మదిన వేడుకలు కేక్ కటింగ్ చేసి జరుపుకున్నారు అనంతరం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు ధర్మనాయక్ గౌరీ శంకర్ రాజగోపాల్ కలికావాయి చంద్రమోహన్ వాడకట్టు వినోద్ కాపీలవాయి శేఖర్ మహబూబ్ ఆలీ షబ్బీర్ మొదలగు వారు పాల్గొన్నారు.

## కంటి వెలుగు పరిశీలన



మొగుళ్లపల్లి /ప్రజాపాలన : జిల్లా కంటి వెలుగు పోగ్రాం ఇంచార్జి అప్పయ్య బుధవారం పిడిసిల్లా లోని కంటి వెలుగు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు.అలాగే రికార్డులు పరిశీలించారు. ప్రతి ఒక్కరినీ పరిశీలించి అవసరమైన అద్దాలు,మందులు, ఇవ్వాలన్నారు. అన్ని రకాల అద్దాలు మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యదికారి జయపాల్, ఆప్తలిక్ రంజిత్ ,సూపర్ వైజర్ రమేష్,సిబ్బంది భిక్షపతి, శ్రీలత,ఆశా కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్‌లో చేరికలు



మొగుళ్లపల్లి /ప్రజాపాలన :మండలంలోని గణేష్ పల్లి గ్రామానికి చెందిన పద్మ శాలి యూత్ సభ్యులు టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ జోరుక సదయ్య ఆధ్వర్యంలో గండ్ర వెంకట రమణ రెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఆయన పార్టీలో చేరిన వారికి కండువా కప్పి సాధారంగా ఆహ్వానం పలికారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మీలాంటి యువతకి అండగా ఉంటుందని అన్నారు. పార్టీలో చేరిన వారు రాజు,బిక్షపతి, శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, కిరణ్ రెడ్డి, హర్షవర్ధన్, వెంకటేష్, మహేష్, నజీర్, రాజకుమార్, సల్మాన్ ఖాన్, హకీమ్, ఇమ్రాన్ ఖాన్, రవీందర్ ,మధు రమేష్ తదితరులు ఉన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన బాల్య మిత్రులు



గూడూరు/ ప్రజా పాలన :గూడూరు మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన గోపు సంపత్ రెడ్డి గత పది రోజుల క్రితం బొంబాయిలో గుండెపోటుతో మ ృతి చెందడం జరిగింది . వారి బాల్య మిత్రులు గురువారం అతని స్వగ ృహమైన బొల్లె పెల్లికి వెల్లి వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది . గురువారం అతని దశ దిన కర్మ సందర్భంగా 1985 -1986 ,10వ తరగతి బాల్య మిత్రులు అంతా ఒక్కటై అతని కుటుంబానికి 25 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది .ఆర్థిక సహాయం అందజేసిన బాల్య మిత్రులు అయినటువంటి కొండూరు ఉమామహేశ్వర్, పానుగంటి శ్రీనివాస్ ,సురేందర్ రెడ్డి నామాని సదానందం, చల్లా యాకుబ్ రెడ్డి, వీరు అంతా కలసి సంపత్ రెడ్డి, కూతురు గోపు ప్రణీతకు 25 వేల రూపాయలు డిపాజిట్ పత్రాన్ని అందించారు .

